# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 43 | వరంగల్ | శుక్రవారం, 24 అక్టోబర్ 2025 | పేజీలు : 03





2లో


ఇంట్లో .... అంగట్లో అన్ని ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది చారిత్రక సోమేశ్వరాలయ నిర్వహణ పనితీరు. పేరు గొప్ప.. నిర్వహణ దిబ్బ.. అనే రీతిలో ఇక్కడ పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరు ఉంది. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వారు వ్యవహరిస్తుంటారు. ఏది ఏమైనా చారిత్రక ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ఏటేటా అభివృద్ధిపై విశేష చొరవ తీసుకుంటున్న దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల పని తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. వాస్తవానికి అసలు సోమేశ్వరాలయంలో ఏం జరుగుతుంది? గత కొబ్బరికాయల టెండర్ బకాయిదారుల ఆదాయం వసూలుపై నిర్లక్ష్యం ఎవరు చేస్తున్నారు? వారి వెనకాల ఎవరి హస్తం ఉంది? దాదాపు రూ.32 లక్షలు వసూలు చేయడానికి ఇంకెన్ని సంవత్సరాలు పడుతుంది? సమగ్ర వివరాలపై ప్రత్యేక కథనం..

## బకాయిల వసూలుపై
# నిర్లక్ష్య ధోరణి!

- బకాయిదారుల వెనుక ఎవరి హస్తం ఉంది?
- రూ.32 లక్షలపై దేవాదాయ శాఖకు పట్టింపు లేదా?


3


## యువతే పార్టీ
# పునాది

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి





## జీ ప్లస్ వన్ తరహాలో
# ఇందిరమ్మ ఇండ్లు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. పట్టణ ప్రాంతాల్లో.. చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ+1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో 400 చ.అ నిర్మాణం చేపట్టలేని ప్లాట్లలో జీ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునేందుకు సర్కారు సడలింపు ఇచ్చిందన్నారు. కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని పేర్కొందని, కిచెన్, బాత్‌రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో రూఫ్ నిర్మించాక రూ.లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్స్ నిర్మించాక మరో రూ.లక్ష, గోడలు నిర్మించిన అనంతరం రూ.2 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును విడుదల చేస్తారన్నారు. ఇప్పటివరకు 5,793 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా.. అందులో 4,950 గ్రౌండింగ్ అయ్యాయని, 2,322 బెస్మెంట్, 833 రూఫ్ లెవల్, 920 స్లాబ్ లెవల్,25 గృహాలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయ్యాయన్నారు. 77 కోట్ల 28 లక్షలు లబ్ధిదారులకు చెల్లించామన్నారు.

# బకాయిల వసూలుపై నిర్లక్ష్య ధోరణి!

**ఇంట్లో.... అంగట్లో అన్ని ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది చారిత్రక సోమేశ్వరాలయ నిర్వహణ పనితీరు. పేరు గొప్ప.. నిర్వహణ దిబ్బ.. అనే రీతిలో ఇక్కడ పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరు ఉంది. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వారు వ్యవహరిస్తుంటారు. ఏది ఏమైనా చారిత్రక ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ఏటేటా అభివృద్ధిపై విశేష చొరవ తీసుకుంటున్న దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల పని తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. వాస్తవానికి అసలు సోమేశ్వరాలయంలో ఏం జరుగుతుంది? గత కొబ్బరికాయల టెండర్ బకాయిదారుల ఆదాయం వసూలుపై నిర్లక్ష్యం ఎవరు చేస్తున్నారు? వారి వెనకాల ఎవరి హస్తం ఎవరి ఉంది? దాదాపు రూ.32 లక్షలు వసూలు చేయడానికి ఇంకెన్ని సంవత్సరాలు పడుతుంది? సమగ్ర వివరాలపై ప్రత్యేక కథనం..**



- **బకాయిదారుల వెనుక ఎవరి హస్తం ఉంది?**
- **రూ.32 లక్షలపై దేవాదాయ శాఖకు పట్టింపు లేదా?**

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** జనగామ జిల్లా పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం శైవ క్షేత్రాల్లో ఒకటి. వివిధ పూజా కార్యక్రమాలు, కొబ్బరికాయలు, ప్రసాదాల విక్రయాలు, టెండర్లు, భక్తుల కానుకల రూపంలో దేవస్థానానికి కోట్లలో ఆదాయం సమకూరుతుంది. కానీ అధికారుల నిర్లక్ష్యంతో దేవస్థానం ఆదాయానికి గతంలో గండి పడింది. సుమారు 32 లక్షల బకాయిలు పేరుకుపోయాయి. కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలను అమ్ముకునే హక్కులను దశాబ్దాలుగా గతంలో పాత వారికే కేటాయించారు. 2015 నుంచి విక్రయ హక్కులు పొందిన వారి వద్ద టెండర్ల బకాయిలు ఏళ్ళుగా పేరుకుపోయాయి. వసూలుపై అధికారులు, సిబ్బంది ఏ మాత్రం పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తుంటారు. వారి వెనకాల స్వయంగా దేవస్థానంలో పనిచేసే కొందరి అధికారుల ప్రమేయం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ విషయంపై ఓ వేలంపాట టెండర్ దారుడు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు.

***ఆలయ అధికారుల పని తీరుపై విమర్శలు!***

బకాయి వసూలుతో పాటు ఆలయ అధికారుల పని తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాత బకాయిదారులకు ఆలయంలో ఏళ్లుగా పనిచేస్తున్న అధికారి హస్తము, అండదండలు ఉన్నట్లు తెలుస్తోంది. వారి సూచనలు సలహాలతో పాత బకాయిలను చెల్లించడం లేదని గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. 2015 నుంచి 2019 వరకు సుమారు రూ.32 లక్షల బకాయిలు ఉన్న.. ఇప్పటికి వసూలు చేయడం లేదంటే ఆ అధికారి అండదండలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తోంది. వేలంపాట దారుల నుంచి బకాయిలు వసూళ్లకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంపై కూడా విమర్శలు వస్తున్నాయి. అడపా దడపా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కొబ్బరికాయలు పూజా సామాగ్రి విక్రయించే వేలంపాట గతంలో నాలుగైదు సార్లు వాయిదా పడింది. వ్యాపారులు సిండికేట్ గా మారి వేలం పెరగకుండా చర్యలు తీసుకున్నారు. గతంలో 35 లక్షల వరకు వెళ్లిన ఆదాయం 25 లక్షలకు క్లోజ్ కావడం విస్మయానికి గురి చేసింది. టెండర్లలో లోపాలు, అక్రమాలు ఉన్నాయని దేవాదాయ శాఖ సిబ్బంది పదేపదే చెప్పడం విస్మయం కలిగిస్తుంది.

**బకాయిల వసూలుకు చర్యలు**

**గతంలో పేరుకుపోయిన బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చాం. త్వరలోనే బకాయిదారుల జాబితాను నోటీసులపై ప్రచురిస్తాం. ఉన్నతాధికారులకు సమాచారం అందజేశం. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం.**

***- మోహన్ బాబు, సోమేశ్వరాలయ ఈవో***



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సోమేశ్వర వేడుకల మందిరంలో మండల అధ్యక్షులు మారం రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి విచ్చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న బీసీలను మోసం చేస్తూ 42% రిజర్వేషన్ను కేటాయిస్తున్నట్లు శాసనసభలో బిల్లు ప్రవేశపెడితే దానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు తెలియజేసిందన్నారు. అయినప్పటికీ కావాలని హైకోర్టులో కేసు వేయించి దానిని ఆపించారన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లులో ఇతర మతస్థులను తొలగించినట్లయితే పార్లమెంటులో కూడా దీనిని ప్రవేశపెట్టడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక వర్గానికి చెందినటువంటి మతస్థులను మాత్రమే అభివృద్ధి చేసే విధంగా తప్పుడు సర్వేలు చేపించినది అని ఎద్దేవా చేశారు. నిరంజన్ రెడ్డి, వేల్పుల దేవరాజ్ పాల్గొన్నారు.




# అసత్య ప్రచారాలను ఎండగట్టాలి

- **స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయండి**
- **టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** దేవరుప్పుల, రాయపర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డిని సోషల్ మీడియా కోఆర్డినేటర్లు శాలువాలతో సత్కరించారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లో వివరించి, రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. సోషల్ మీడియా మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలు ఎండగట్టాలని, ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల వివరించాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల వివరించాలన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజమైన లబ్దిదారులకే పథకాలు అందిస్తుందని, ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దే అని ధీమా వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు నల్లా శ్రీరామ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు ఆసరా..

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిరుపేదలు, అభాగ్యులకు ఆసరాగా నిలుస్తోంది. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పెన్నాం యాదమ్మ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని ట్రస్ట్ సభ్యులు పరామర్శించి 25 కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలు అందజేశారు. పేదలకు ఎల్లప్పుడూ ట్రస్టు తరుపున పూర్తి సహాయ సహకారలు ఉంటాయని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. జర్నలిస్ట్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి పాల్గొని మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు.

# పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయం సీపీ సందర్శన



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని ఘనపూర్ పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయమును సందర్శించారు. తొలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన కమిషనర్.. ముందుగా స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పని తీరును పరిశీలించారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొన్నారు. అధికారులకు పలు సూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలన్నారు. ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలన్నారు. కమిషనర్ వెంట వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ భీం శర్మ, ఘన్పూర్ ఇన్‌స్పెక్టర్ వేణు ఉన్నారు.

పాలకుర్తి వాణి | 3 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | శుక్రవారం, 24 అక్టోబర్ 2025

# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిని నియోజకవర్గ పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులతో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి సమీక్షించారు. బంజారాహిల్స్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఈ సమీక్షా సమావేశంలో రహదారి నిర్మాణాలు, సౌకర్యాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థలు, పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విపులంగా చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలన్నారు. ఏ పనీ అర్థాంతరంగా ఉండకూడదనీ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలి అని ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష చేసి, అవసరమైన నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మరమ్మతులు, బావుల పునరుద్ధరణ, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ, డీఈ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ బాట భూదాతలకు కృతజ్ఞతలు



పాలకుర్తి వాణి, కొడకండ్ల: మండలంలోనీ రామవరంలో గత 30 సంవత్సరాల క్రితం స్వయంగా వెలిసిన శివుడికీ గ్రామస్థులు దేవాలయం నిర్మాణం చేస్తున్నారు. అక్కడ చేపట్టే దేవాలయంకు అందుబాటులో బాట లేనందున పక్క రైతు మేటీ రాములు ప్రస్థతం హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రముఖులు రైతు కుటుంబ సభ్యులతో సంప్రదించి రామలిగేశ్వర స్వామి గుడి కీ బాట మీ స్వంత పట్టా భూమీ లో ఇస్తే గ్రామ భక్తులకు, వేరే ప్రాంతంలో నుండి వచ్చే భక్తులకు సౌకర్యం గా ఉంటుందనీ వివరించారు. కుటుంబ సంతోషం గా బాట ఏర్పాటు చేసేందుకు అంగీకరించారు. అనంతరం గ్రామస్తులు దాతలు సత్కరించారు. భూదాత మేటి రాములు మాట్లాడుతూ.. దేవాలయం నిర్మాణం లో గ్రామస్తుల తో పాటు మా కుటుంబం భాగస్వామ్యమైనందుకు అభినందనీయమన్నారు. కార్యక్రమం లో చెంచ్చు రాజిరెడ్డి, ఎడెల్లి సోమశేఖర్, ఎడేల్లి మహెంధర్, బోమ్మరబోయిన మహేందర్, ఎడెల్లి రణదీర్, తాడోజు వెంకటాచారి, తాడోజు సోమ్మయ్యచారీ, కారుపోతుల రణధీర్ గౌడ్,పూజారి క్రిష్ట గౌడ్ పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపద

■ సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్




**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** దేశ సంపద కార్పోరేట్ శక్తుల చేతుల్లో దగావుతుందని, ఈ క్రమంలో రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పిలుపునిచ్చారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు పాలకుర్తి మండల మహాసభ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. విజేందర్ పాల్గొని మాట్లాడుతూ.. బిజెపి పాలనలో కార్పొరేట్ సంస్థల ఆస్తులు భారీగా పెరిగాయని తెలిపారు. ....దేశంలో సంపద సృష్టించేది కార్మికులు అయితే ఆ సంపాదన పోగుచేసుకునేది అంబానీ అదాని అన్నారు. కష్టపడి పని చేసే అసంఘటితరంగా కార్మికుల కనిస సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నారని తెలిపారు. నవంబర్ 7న జనగామ జిల్లా కేంద్రంలో సిఐటియు నాలుగో మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాసభల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగం రాష్ట్ర నాయకులు జోగు ప్రకాష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, మండల నాయకులు మాసంపల్లి నాగయ్య, మంద సంపత్, అంబటి సోమయ్య వెంకన్న, గంపల కుమార్, తోట రాజు, సుశీల, నిర్మల, రాము లక్ష్మి పాల్గొన్నారు.



# యువతే కాంగ్రెస్ పార్టీకి పునాది

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి

## యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ కార్యకలాపాల పురోగతిపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత మరింత చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన నాయకులు అహర్నిశలు కృషి చేయాలని వారు సూచించారు.ఈ సందర్భంగా ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. యువతే కాంగ్రెస్ పార్టీకి పునాది, రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు.. ప్రతి గ్రామంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ జెండా ఎగరేలా పని చేయాలి అని తెలిపారు. అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా యువత కాంగ్రెస్ పథకాలు, పార్టీ ఆలోచనలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. క్రమశిక్షణ, సేవా భావం, సమన్వయంతో పని చేస్తే పార్టీ బలోపేతం అవుతుందని, యువజన కాంగ్రెస్ భవిష్యత్తు నాయకత్వానికి పునాది వేయాలని వారు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, దరవత్ సురేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యకేష్, యువజన గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఇన్‌చార్జిగా గణేష్ గౌడ్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఓబిసి విభాగం ఇన్చార్జ్ లను నియమిస్తూ పిసిసి ఉత్తర్వులు జారీ చేసింది. వెంగళరావు నగర్ డివిజన్ ప్రాంతానికి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఓబిసి, పాలకుర్తి కి చెందిన పులి గణేష్‌గౌడ్ ను ఇన్చార్జిగా నియమిస్తూ టీపీసీసీ ఉత్తర్వులను జారీ చేశారు. పులి గణేష్‌గౌడ్ మాట్లాడుతూ..నా మీద నమ్మకంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వెంగళరావు నగర్ డివిజన్ అప్పగించినందుకు రాష్ట్ర ఓబిసి విభాగం చైర్మన్, బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ , పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను గెలుపు కొరకు కృషి చేస్తానన్నారు. తనపై పెట్టిన బాధ్యతలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. నవీన్ కుమార్ యాదవ్ గెలుపుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీ పథకాలు గెలుపుకు నాంది అన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341